ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సకాల నిర్ణయాలు, వనరుల సమర్థ నిర్వహణ, దౌత్య సంబంధాలు తదితర అంశాలు భారత్ పశ్చిమాసియా సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి దోహద పడ్డాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ ఈ నెల 10 వ తేదీ వరకు ఆరు దేశాల పర్యటన జరుపుతారు.
3. ఉల్లిపాయల కొనుగోలు ధరను ప్రభుత్వం 13 శాతం మేరకు పెంచింది.
4. ఫీఫా ప్రపంచ కప్ ఫుట్ బాల్ టోర్నమెంట్ లో ఫ్రాన్స్, మొరాకో క్వార్టర్ ఫైనల్స్ కి చేరుకున్నాయి.

----------------------------

**FUR. REV. EVE PM- RAJASTHAN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న రాజస్థాన్‌లో 1.05 లక్షల కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఇది రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, ఇంధనం, రవాణా ఉపాధి కల్పనకు పెద్ద ఊపునిచ్చింది. తన ఒక రోజు పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి జోధ్‌పూర్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత, బాలోత్రా జిల్లాలోని పచ్‌పద్రా వద్ద దేశంలోనే అత్యంత ఆధునికమైన గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఆయన దేశానికి అంకితం చేశారు. రిఫైనరీ అత్యాధునిక కంట్రోల్ రూమ్ పరిశీలించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇండియా సెమీకండక్టర్ మిషన్'కు భారీ ఊపునిస్తూ, గుజరాత్‌లోని సానంద్‌లో 'సీజీ సెమీ

అవుట్‌సోర్స్డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్' (OSAT) కేంద్రాన్ని ప్రారంభించారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద 7,500 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో అభివృద్ధి చేసిన ఈ కేంద్రం, దేశ సాంకేతిక తయారీ (టెక్ మాన్యుఫ్యాక్చరింగ్) ప్రయాణంలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. సానంద్ చేరుకున్న వెంటనే, ప్రధానమంత్రి ఈ హైటెక్ ప్లాంట్‌ను సందర్శించి, ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ కేంద్రం పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకున్న తర్వాత, ఏటా గరిష్టంగా 5 బిలియన్ల (500 కోట్ల) సెమీకండక్టర్ చిప్‌లను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది మెమరీ  స్టోరేజ్ సొల్యూషన్స్ కోసం అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి కూడా సహాయపడుతుంది.

**S/B – PM MODI**

**NSD**

---------------------------

**PM INDONESIA VISIT**

ఇండోనేషియా రిపబ్లిక్ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆహ్వానం మేరకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 6 నుండి 8వ తేదీ వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ప్రధానమంత్రి మోదీ ఇండోనేషియాలో పర్యటించడం ఇది నాల్గవ సారి కాగా, మే 2018 లో భారత-ఇండోనేషియా సంబంధాలు 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెరిగిన తర్వాత ఆయన జరుపుతున్న మొదటి ద్వైపాక్షిక పర్యటన ఇది. ఈ పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి మోదీ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద కీలక సహకార రంగాలలో సాధించిన పురోగతిని వారు సమీక్షిస్తారు. జకార్తాలో ప్రధానమంత్రి భారతీయ వలసదారుల భారీ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు, ఇది ఇరు దేశాల మధ్య ఉన్న లోతైన సాంస్కృతిక  చారిత్రక సంబంధాలను తెలియజేస్తుంది. ఇండోనేషియాలోని భారతీయ సమాజం ఈ పర్యటన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఆకాశవాణితో జకార్తాలోని ఇండియా క్లబ్ ప్రెసిడెంట్ సిద్ధార్థ్ తపాడియా మాట్లాడుతూ, భారతదేశం  ఇండోనేషియా మధ్య ఉన్న బలమైన స్నేహాన్ని కొనియాడారు. ఈ ఉన్నత స్థాయి పర్యటన ఇరు దేశాలు ఒకదానికొకటి ఇస్తున్న ప్రాధాన్యతను

ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. పెద్ద జనాభాతో వేగంగా అభివృద్ధి చెందుతున్న రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థలైన భారతదేశం  ఇండోనేషియా కలిసి ఒక శక్తివంతమైన మార్కెట్‌ను సృష్టిస్తాయని మిస్టర్ తపాడియా నొక్కిచెప్పారు. మౌలిక సదుపాయాలు, వాణిజ్యం, రక్షణ, వ్యవసాయం, సహజ వనరులు  ఇతర రంగాలలో ఇరు దేశాలు తమ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

----------------------------

**JAISHANKAR - SIX NATION VISIT**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈ రోజు నుండి ఈ నెల 10వ తేదీ వరకు ఖతార్, బహ్రెయిన్, కువైట్  ఒమన్ దేశాలలో అధికారిక పర్యటనలు చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా డాక్టర్ జైశంకర్ ఆయా దేశాల విదేశాంగ మంత్రులతో  అగ్ర నాయకత్వంతో సమావేశం కానున్నారు. సదరు దేశాలతో భారతదేశ ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ఈ పర్యటన ప్రధానంగా దృష్టి సారిస్తుందని, అలాగే ప్రాంతీయ పరిణామాలు  పరస్పర ప్రయోజనకరమైన అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఇదొక మంచి అవకాశాన్ని అందిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఒమన్ పర్యటన ముగిసిన తర్వాత, 2028-29 కాలానికి యునైటెడ్ నేషన్స్ భద్రతా మండలి తాత్కాలిక సభ్యత్వం కోసం భారతదేశ అధికారిక ప్రచారాన్ని ప్రారంభించేందుకు డాక్టర్ జైశంకర్ జూలై 13న న్యూయార్క్ సందర్శించనున్నారు. ఆ తర్వాత, ఆయన జూలై 14  15 తేదీల్లో బ్రస్సెల్స్‌లో జరిగే 3వ 'ఇండియా-ఈయూ ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్' సమావేశానికి హాజరవుతారు, అలాగే యూరోపియన్ యూనియన్  బెల్జియం దేశాల విదేశాంగ మంత్రులతో సమావేశమవుతారు.

**NSD**

----------------------------

**GOVT - ONION PRICE**

ధరల స్థిరీకరణ బఫర్ కోసం ప్రభుత్వం ఉల్లిపాయల సేకరణ ధరను క్వింటాలుకు 1,875 రూపాయల నుండి 13 శాతం పెంచి 2,125 రూపాయలకు చేర్చింది. ఈ సవరించిన సేకరణ

ధర వల్ల ఉల్లి రైతులకు మెరుగైన ఆదాయం లభించడంతో పాటు బఫర్ స్టాక్ సేకరణ ప్రయత్నాలకు మద్దతు లభిస్తుందని వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రభుత్వ ధరల స్థిరీకరణ బఫర్ కోసం 'నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్' నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్' ల ద్వారా ఉల్లిపాయల సేకరణ ప్రస్తుతం కొనసాగుతోంది. వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ 2025-26 ద్వితీయ ముందస్తు అంచనాల ప్రకారం, ఉల్లి ఉత్పత్తి 307 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందని అంచనా వేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న నిల్వలు తగినంతగా ఉన్నాయని, నిల్వ చేసిన ఉల్లిపాయల కొరత ఉన్నట్లు ప్రస్తుతం ఎలాంటి సంకేతాలు లేవని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉల్లి సగటు రిటైల్ ధర కిలోకు 31 రూపాయలుగా ఉంది.

**NSD**

---------------------------

**REV RIJIJU- MONSOON SESSION**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఇవి ఆగస్టు 13వ తేదీ వరకు కొనసాగుతాయి. జూలై 20 నుండి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలియజేశారు.

**NSD**

---------------------------

**PURI- ETHANOL**

ఎథనాల్ అనేది కొత్త భావన ఏమీ కాదని, శతాబ్దానికి పైగా ఇది వాడుకలో ఉందని కేంద్ర పెట్రోలియం సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. రాజస్థాన్‌లో జరిగిన ఒక సభను ఉద్దేశించి మిస్టర్ పురి ప్రసంగిస్తూ, ప్రభుత్వ బయోఫ్యూయల్ బ్లెండింగ్

కార్యక్రమంపై వచ్చే నిర్మాణాత్మక విమర్శలను ప్రభుత్వం స్వాగతిస్తుందని  అందులోని మంచి సూచనలను తమ పనిలో చేర్చుకుని, అవసరమైన సవరణలు చేయడానికి సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

**BYTE- HARDEEP PURI**

**NSD**

---------------------------

**REV. FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచ కప్‌లో, ఫిలడెల్ఫియాలో జరిగిన రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో పరాగ్వేపై 1-0 తేడాతో కష్టసాధ్యమైన విజయాన్ని సాధించి ఫ్రాన్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో ఫ్రాన్స్ ఇప్పుడు మొరాకోతో తలపడనుంది. అంతకుముందు, టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో జరిగిన మ్యాచ్‌లో కెనడాపై 3-0 తేడాతో ఘన విజయం సాధించి మొరాకో క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. నిన్న కాన్సాస్ సిటీ స్టేడియంలో జరిగిన చివరి రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో కొలంబియా 1-0 తేడాతో ఘనాను ఓడించి రౌండ్ ఆఫ్ 16 లో చోటు దక్కించుకుంది. క్వార్టర్ ఫైనల్స్ స్థానం కోసం కొలంబియా ఇప్పుడు స్విట్జర్లాండ్‌ను ఎదుర్కొంటుంది.

**NSD**

---------------------------

**WIMBLEDON TENNIS**

వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో నిన్న జరిగిన మహిళల సింగిల్స్ మూడో రౌండ్‌లో బెల్జియంకు చెందిన ఎలిస్ మెర్టెన్స్ సంచలన విజయం సాధించింది. ఆమె కజకిస్తాన్‌కు చెందిన సెకండ్ సీడ్ ఎలెనా రైబాకినాను 7-6, 6-1 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16 లోకి ప్రవేశించింది. పురుషుల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 16 పోరులో సెర్బియాకు చెందిన నోవాక్ జకోవిచ్, రోమన్ సఫియుల్లిన్ తో తలపడనున్నారు.

**NSD**

---------------------------

**REV RIJIJU- MONSOON SESSION:**

The Monsoon Session of the Parliament will commence on 20th of this month. It will continue till 13th of August. Parliamentary Affairs Minister Kiren Rijiju today informed that President Droupadi Murmu has approved the proposal of the Government to convene the Monsoon Session of Parliament from 20th July. In a social media post, Mr Rijiju said, the session will focus on meaningful debate, discussion and decisions on issues of national importance.

**FUR. REV. EVE PM- RAJASTHAN:**
Prime Minister Narendra Modi today inaugurated and laid the foundation stone for development projects worth over 1.05 lakh crore rupees in Rajasthan, marking a major push to infrastructure, energy, transport and employment generation in the state. During his day-long visit, the Prime Minister inaugurated the new terminal building at Jodhpur Airport. Thereafter, he dedicated the country's most modern Greenfield Refinery-cum-Petrochemical Complex to the nation in Pachpadra in Balotara district . He also inspected the refinery's state-of-the-art control room, interacted with engineers and technical experts, flagged off fuel tankers, and virtually laid the foundation stone for Jaipur Metro Phase-II. **A greenfield refinery is an industrial processing plant for oil, gas, or minerals built from scratch on undeveloped clean land.** Addressing the programme , the Prime Minister said the conflict in West Asia had triggered the biggest energy crisis of the 21st century, but India successfully overcame the challenge through timely decisions, effective diplomacy and prudent management of national resources. He said while many countries struggled with fuel shortages, India accurately assessed the crisis, formulated an effective strategy and used its diplomatic strength to safeguard the country's energy security. **SB - PM MODI** Mr. Modi said India's friendly relations with countries across the world played a crucial role during the crisis. He said India, which earlier imported energy from around 25 to 26 countries, expanded its sourcing to nearly 40 countries, ensuring uninterrupted fuel supplies despite global disruptions. The Prime Minister also noted that India has significantly enhanced its refining capacity and has emerged as the world's fourth-largest refining nation.

**SB - PM MODI**

In the **Wimbledon** Tennis Championships, Belgium's

Elise Mertens produced a stunning upset by knocking out second seed Elena Rybakina of Kazakhstan 7-6, 6-1 in the third round to book her place in the women's singles Round of 16 yesterday. In another major upset, the Philippines' Alexandra Eala defeated third seed Iga Świątek of Poland 7-6, 6-2 in the third round to advance to the Round of 16. In the Men's singles, second seed Alexander Zverev of Germany advanced to the fourth round defeating Marcos Giron of the United States in straight sets, 6-2, 7-6, 6-4, in their third-round match. Today, Serbia's Novak Djokovic will face Roman Safiullin in a Round of 16 clash, while top seed Jannik Sinner of Italy will take on Japan's Shintaro Mochizuki. In the women's singles Round of 16, top seed Aryna Sabalenka will face Japan's Naomi Osaka.

In the **FIFA World Cup**, France booked their place in the quarter-finals with a hard-fought 1-nil victory over Paraguay in the Round of 16 at Philadelphia. Captain Kylian Mbappé scored the only goal of the match from the penalty spot in the 70th minute after VAR awarded France a spot-kick. France will now face Morocco in the quarter-finals. Earlier, Morocco stormed into the quarter-finals with a commanding 3-nil victory over Canada in Houston, Texas. Azzedine Ounahi starred with a second-half brace after Morocco overcame a challenging first half. Soufiane Rahimi sealed the win with a stoppage-time goal as the African champions booked their place in the last eight in emphatic fashion. In the final Round of 32 match played yesterday at Kansas City Stadium, Colombia edged past Ghana 1-nil to secure a place in

the Round of 16. Colombia will now face Switzerland for a spot in the quarter-finals. Defending champions Argentina also progressed to the Round of 16 after defeating Cabo Verde 3-2 following extra time in a thrilling Round of 32 encounter. Argentina will next face Egypt, who advanced after beating Australia 4-2 in a penalty shootout following a 1-1 draw after regulation time and extra time.

**Government has increased** the procurement price of onions for the Price Stabilisation Buffer by 13 per cent from one thousand 875 rupees per quintal to two thousand 125 rupees per quintal. Consumer Affairs, Food and Public Distribution Ministry said that the revised procurement price will ensure better returns for onion farmers while supporting buffer procurement efforts. The procurement of onions through the National Agricultural Cooperative Marketing Federation of India Limited (NAFED) and National Cooperative Consumers' Federation of India Limited (NCCF) for the Government's Price Stabilisation Buffer is in progress. As per the Second Advance Estimates of the Department of Agriculture and Farmers' Welfare for 2025-26, onion production is estimated at over 307 lakh metric tonnes. The Ministry said that current stock levels in Maharashtra, Madhya Pradesh and Gujarat are adequate and at present, there are no indications of any shortage of stored onions. The all-India average retail price is 31 rupees per kilogram.

Union Petroleum and Natural Gas Minister **Hardeep Singh Puri** today said that ethanol is not a new concept and has been in use for over a century. Addressing a gathering in Rajasthan, Mr Puri said that the government welcomes constructive criticism of the government's biofuel blending programme and assured that the government will incorporate suggestions into its work and make the necessary corrections.

External Affairs Minister Dr S **Jaishankar** will be on an official visit to Qatar, Bahrain, Kuwait and Oman from today till 10th of this month. During the visit to these countries, Dr Jaishankar will be meeting with his counterparts and the leadership. Ministry of External Affairs said, the visit will focus on enhancing India's bilateral relations with the
countries and also provide an opportunity to exchange views on regional developments and issues of mutual interest. After his visit to Oman, Dr Jaishankar will visit New York on 13th July to launch India's official campaign for the UN Security Council tenure 2028-29. He will then attend the 3rd India-EU Trade and Technology Council meeting and interact with his European Union and Belgian counterparts in Brussels on 14th and 15th July.

At the invitation of the President of the Republicof Indonesia, Prabowo Subianto, **Prime Minister Narendra Modi** will undertake a
state visit to Indonesia from 6th to 8th of this month. This will be Prime Minister Modi's fourth visit to Indonesia, and his first bilateral visit since India-Indonesia relations were elevated to a Comprehensive Strategic Partnership in May 2018. "During the visit, Prime Minister Modi will hold bilateral discussions with President Prabowo Subianto, reviewing progress across key areas of cooperation under the
strategic partnership. In Jakarta, the Prime Minister is also scheduled to address a large gathering of the Indian diaspora, underscoring the deep cultural and historical ties between the two nations. The
Indian community in Indonesia is eagerly anticipating the visit. Speaking to Akashvani, Siddharth Tapadia, President of the India Club of Jakarta, highlighted the strong friendship between India and Indonesia. He noted that
this high-level engagement reflects the importance both countries place on each
other. Mr. Tapadia emphasized that India and Indonesia, as two of the fastest-growing economies with large populations, together create a vibrant
marketplace. He expressed optimism that the two nations will deepen collaboration in infrastructure, trade, defense, agriculture, natural resources, and other sectors.